# కార్యనిర్వాహక వ్యవస్థ

1. ఏ అధికరణ ప్రకారం దేశం మొత్తం పరిపాలన రాష్ట్రపతి పేరున కొనసాగుతుంది?

**జ:అధికరణ–53**

2. రాష్ట్రపతిగా పోటీచేసే అభ్యర్థిని ఎంతమంది సభ్యులు బలపర్చాలి?

**జ:50 మంది**

3. రాష్ట్రపతిని ఎన్నుకునే ఎలక్టోరల్ కాలేజ్‌లో సభ్యులుగా ఎవరు ఉంటారు?

**జ:ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు, ఎన్నికైన అన్ని రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాల విధాన సభ సభ్యులు**

4. రాష్ట్రపతి ఎన్నికలో ఓటు విలువ గురించి తెలిపే అధికరణ?

**జ:అధికరణ–55**

5. రాష్ట్రపతి ఎన్నికలో రిటర్నింగ్ అధికారిగా ఎవరు కొనసాగుతారు?

**జ:లోక్‌సభ లేదా రాజ్యసభ సెక్రటరీ జనరల్**

6. రాష్ట్రపతి ఎన్నిక వివాదాలను అధికరణ 71 ప్రకారం ఎవరు పరిష్కరిస్తారు?

**జ:సుప్రీంకోర్టు**

7. ఏదేని రాష్ట్ర విధాన సభ రద్దైనప్పుడు రాష్ట్రపతి ఎన్నికను వాయిదా వేయాలని కోర్టు ను ఆశ్రయించరాదని ఏ సవరణ ద్వారా చేర్చారు?

**జ:44వ సవరణ–1978**

8. మమతా బెనర్జీ దేశంలో ఎన్నో మహిళా ముఖ్యమంత్రి? **జ: 14వ ముఖ్యమంత్రి**

9. తాత్కాలిక రాష్ట్రపతులుగా పని చేసిన వాళ్లు?

**జ:వి.వి.గిరి. హిదయతుల్లా, బి.డి. జెట్టి**

10. తాత్కాలిక రాష్ట్రపతులుగా కొనసాగిన ఉపరాష్ట్రపతులు? **జ: వి.వి.గిరి, బి.డి. జెట్టి**

11. రెండు యుద్ధాలను ఎదుర్కొన్న రాష్ట్రపతి?

**జ:సర్వేపల్లి రాధాకృష్ణన్**

12. విదేశీ రాయబారులుగా పనిచేసి రాష్ట్ర పతులుగా ఎంపికైనవాళ్లు?

**జ:రాధాకృష్ణన్, కె.ఆర్ నారాయణన్**

13. మన రాష్ట్ర మొదటి ప్రతిపక్ష నేత?

**జ:పుచ్చలపల్లి సుందరయ్య – సీపీఐ**

14. రాష్ట్రపతి ఆర్డినెన్సు జారి గురించి తెలిపే అధికరణ? **జ: అధికరణ 123**

15. ఒక ఆర్డినెన్సు జారి చేసిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండా దాన్ని కొనసాగిస్తూ మరో ఆర్డినెన్స్ జారిచేయడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?

**జ:డి.సి. వాద్వా వర్సెస్ బీహార్ 1987**

16. మై ప్రెసిడెన్షియల్ ఇయర్స్ గ్రంథ రచయిత?

**జ:ఆర్. వెంకట్రామన్**

17. ఉప రాష్ట్రపతి వ్యవస్థను ఎక్కడి నుంచి గ్రహించాం? **జ: అమెరికా**

18. ఉపరాష్ట్రపతిగా పోటీచేసే అభ్యర్థిని ఎంతమంది బలపర్చాలి?

**జ:20 మంది పార్లమెంట్ సభ్యులు**

19. ఉపరాష్ట్రపతిని తొలగించేందుకు అధికరణ 67 ప్రకారం మహాభియోగ తీర్మానాన్ని మొదట ఏ సభలో ప్రవేశపెట్టాలి?

**జ:రాజ్యసభలో**

20. ఏదైనా కారణంతో ఉపరాష్ట్రపతి పదవికి ఖాళీ ఏర్పడితే తాత్కాలిక ఉపరాష్ట్రపతిగా ఎవరు కొనసాగుతారు?

**జ:ఎవరూ కొనసాగరు**

21. ఉపరాష్ట్రపతి జీతం ₹1,25,000 పదవీ విరమణ తర్వాత లభించే పెన్షన్?

**జ:పెన్షన్ ఉండదు**

22. పదవిలో కొనసాగుతూ మరణించిన రాష్ట్రపతులు?

**జ:జాకిర్ హుస్సేన్,–1969**

**ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ –1977**

23. రాష్ట్రపతులుగా ఎన్నిక కాని ఉపరాష్ట్రప తులు?

**జ:జి.ఎస్.పాథర్, బి.డి. జెట్టి, ఎం హిదయ తుల్లా, కృష్ణకాంత్, బి.ఎస్.షెకావత్**

24. ప్రస్తుత ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ ఎవరిపై విజయం సాధించారు?

**జ:నజ్మా హెప్తుల్లా**

25. అధికరణ 75 ప్రకారం ప్రధానమంత్రిని ఎవరు నియమిస్తారు? **జ: రాష్ట్రపతి**

26. రాజ్యసభ సభ్యత్వంతో ప్రధాని పదవి చేపట్టినవాళ్లు?

**జ:ఇందిరాగాంధీ, దేవగౌడ, ఐ.కె. గుజ్రాల్, మన్మోహన్ సింగ్**

27. రాష్ట్రపతి ద్వారా రాజ్యసభకు నియమితులై ఆ సభ్యత్వంతో ప్రధాని పదవి చేపట్టినవారు? **జ: ఇందిరాగాంధీ**

28. జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఏకైక ప్రధాని?

**జ:జవహర్‌లాల్ నెహ్రూ–1947**

29. మైనార్టీ ప్రభుత్వాన్ని విజయవంతంగా పూర్తి కాలం నడిపిన ఏకైక ప్రధాని?

**జ:పి.వి. నరసింహారావు (1991–96)**

30. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మొదటి ప్రధాని?

SAKSHI

**జ:మొరార్జీ దేశాయ్ (కాంగ్రెస్ ఓ 1977)**

31. అవిశ్వాస తీర్మానం ద్వారా పదవి కోల్పోయిన ఏకైక ప్రధాని?

**జ:అటల్ బిహారీ వాజ్‌పేయి 1999**

32. ప్రధాని విధులు, అధికారాల గురించి తెలిపే అధికరణ? **జ: అధికరణ–78**

33. ప్రధానమంత్రి సూర్యుడైతే సూర్యుడి చుట్టూ తిరిగే గ్రహాలే మంత్రులు అని పేర్కొన్నవారు?

**జ: ఐవర్ జెన్నింగ్స్**

34. ఉపప్రధాని పదవిని చేపట్టినవాళ్లు?

**జ:సర్దార్ పటేల్, మొరార్జీ దేశాయ్, చరణ్ సింగ్, జగ్జీవన్‌రాం, వైబి చవాన్, దేవీలాల్, ఎల్‌కే అద్వానీ**

35. లోక్‌సభలో గుర్తింపుపొందిన మొదటి ప్రతిపక్ష నేత?

**జ:వై.బి. చవాన్ 1977 కాంగ్రెస్ పార్టీ**

36. ఏ అధికరణ ప్రకారం రాష్ట్రపతికి సలహా ఇవ్వడానికి ప్రధాని అధ్యక్షతన మంత్రి మండలి ఉంటుంది?

**జ:అధికరణ– 74 (1)**

37. రాజ్యాంగం ప్రకారం మంత్రులంతా సమానమైనప్పటికీ పాలనా సౌలభ్యానికి వాళ్లను మూడు రకాలుగా ఏ కమిటీ సిఫారసు ద్వారా వర్గీకరించారు?

**జ:గోపాలస్వామి అయ్యంగార్ కమిటీ–1949**

38. మంత్రిమండలి సభ్యుల సంఖ్య, లోక్‌సభ సభ్యుల సంఖ్యలో 15 శాతం మించరాదని రాజ్యాంగంలో ఎప్పుడు చేర్చారు?

**జ:2003లో 91వ సవరణ ద్వారా**

39. మన రాష్ట్ర మొదటి ఉప ముఖ్యమంత్రి ఎవరు?

**జ:కొండా వెంకట రంగారెడ్డి**

40. మంత్రిమండలి పనిచేసే సూత్రం?

**జ:సమష్టి బాధ్యత, వ్యక్తిగత బాధ్యత**

41. 1947లో నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి పదవులు చేపట్టినవారు?

**జ:1. సర్దార్ పటేల్ – హోంశాఖ**

**2. అంబేద్కర్ – న్యాయశాఖ**

**3. రాజేంద్రప్రసాద్ – ఆహారం, వ్యవసాయం**

**4. అబుల్ కలాం ఆజాద్ – విద్యాశాఖ**

**5. షణ్ముగ శెట్టి – ఆర్థిక శాఖ**

**6. బల్‌దేవ్ సింగ్ – రక్షణ శాఖ**

**7. జాన్ మతాయ్ – రైల్వేశాఖ**

8. రాజ్‌కుమారి అమృత్ కౌర్

– ఆరోగ్య శాఖ

9. జగ్జీవన్ రామ్ – కార్మిక శాఖ

10. మహమ్మద్ కిద్వాయ్ – కమ్యూనికేషన్‌లు

11. శ్యాం ప్రసాద్ ముఖర్జీ

– పరిశ్రమల శాఖ

12. సి.హెచ్.భాభా – వాణిజ్యం

13. గాడ్గిల్ – గనులు, విద్యుచ్ఛక్తి

42. కేంద్ర మంత్రి వర్గంలో ప్రధాని తర్వాత రెండో స్థానాన్ని ఎవరికి కల్పించారు?

**జ:రక్షణ మంత్రి**

43. రాజ్యాంగం ప్రకారం మంత్రి మండలిలో సభ్యుడు కాకపోయినప్పటికీ సమావేశా లలో పాల్గొనే అధికారం ఎవరికి ఉంది?

**జ: అటార్నీ జనరల్**

44. భారతదేశంలో అత్యున్నత న్యాయాధికారి ఎవరు? **జ: అటార్నీ జనరల్**

45. రాష్ట్ర ప్రభుత్వం గురించి తెలిపే భాగం ఏది? **జ: VIవ భాగం**

46. ఏ అధికరణ ప్రకారం రాష్ట్రం మొత్తం పరి పాలన గవర్నర్ పేరున కొనసాగుతుంది?

**జ: అధికరణ–154**

47. ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలకు గవర్నర్‌గా కొనసాగొచ్చు అని ఎప్పుడు చేర్చారు?

**జ:1956–7వ రాజ్యాంగ సవరణ ద్వారా**

48. గవర్నర్ కావాలంటే కనీస వయస్సు 35 ఏళ్లు నిండాలి అని పేర్కొన్న అధికరణ ఏది? **జ: అధికరణ– 157**

49. ఒకే వ్యక్తి రెండు రాష్ట్రాలకు గవర్నర్‌గా పని చేస్తున్నప్పుడు జీతభత్యాలను ఎవరు చెల్లిస్తారు?

**జ:ఎంతెంత చెల్లించాలి అని రాష్ట్రపతి నిర్ణయి స్తారు. సాధారణంగా సగం సగం చెల్లి స్తారు. (ప్రస్తుత జీతం ₹ 1,10,000)**

50. అడ్వకేట్ జనరల్ గురించి తెలిపే అధికరణ? **జ: అధికరణ–165**

51. మన రాష్ట్ర మొదటి అడ్వకేట్ జనరల్ ఎవరు?

**జ:సీతారామమూర్తి (ప్రస్తుతం సుదర్శన్ రెడ్డి)**

52. అధికరణ 243 (1) ప్రకారం రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఎవరు ఏర్పాటు చేయాలి?

**జ:గవర్నర్**

53. ఏ అధికరణ ప్రకారం నేరస్తులకు గవర్నర్ క్షమా భిక్ష పెట్టొచ్చు?

**జ: అధికరణ – 161**

54. మన రాష్ట్ర మొదటి గవర్నర్?

**జ:సీ.ఎం.త్రివేది**

55. ప్రస్తుత రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా పని చేశారు?

**జ: రాజస్థాన్**

56. గవర్నర్‌గా పదవీ విరమణ తర్వాత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులు తప్ప ఇతర పదవులు చేపట్టరాదని సిఫారసు చేసిన కమిటీ?

**జ:సర్కారియా కమిటీ**

57. గవర్నర్‌కు విధుల నిర్వహణలో సలహా ఇవ్వడానికి ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణ?

**జ: అధికరణ–163 (1)**

58. రాష్ట్ర మంత్రిమండలి సభ్యుల సంఖ్య ఎంత ఉండాలి?

**జ:కనీసం–12, మొత్తం ఎమ్మెల్యేల సంఖ్యలో 15 శాతం మించరాదు.**

59. మన రాష్ట్రంలో విధాన పరిషత్ సభ్యత్వం తో ముఖ్యమంత్రి పదవి చేపట్టినవారు ఎవరు?

**జ:భవనం వెంకట రామిరెడ్డి – 1982, కె.రోశయ్య–2009**

60. మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎక్కువ మంది ఏ జిల్లా నుంచి ఎంపికయ్యారు?

**జ:గుంటూరు (కాసు బ్రహ్మానందరెడ్డి, భవనం వెంకటరామ్‌రెడ్డి, నాదెండ్ల భాస్కరరావు, కొణిజేటి రోశయ్య)**

61. దేశంలో మొదటి మహిళా ముఖ్యమంత్రి ఎవరు?

**జ:సుచేతా కృపలాని**

**(ఉత్తరప్రదేశ్–1963–67)**

62. మమతా బెనర్జీ దేశంలో ఎన్నో మహిళా ముఖ్యమంత్రి? **జ: 14వ ముఖ్యమంత్రి**

## గ్రూప్-2, 2008లో అడిగిన ప్రశ్నలు

1. **భారత ప్రభుత్వ సంక్షేమ మంత్రిత్వ శాఖ పేరును ఏవిధంగా మార్చారు?**

   1) సాంఘిక సంక్షేమ మంత్రిత్వ శాఖ

   2) సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ

   3) సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ

   4) షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల మంత్రిత్వ శాఖ

   **జ: 3**

2. **ఎన్.టీ.రామారావును పదవీచ్యుతుణ్ని చేసినప్పుడు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎవరు?**

1) కుముద్ జోషి

2) శరద్ ముఖర్జీ 3) రామ్‌లాల్

4) శంకర్‌దయాల్ శర్మ

**జ: 3**

**3. వెనుకబడిన తరుగతుల కోసం మండల్ కమిషన్‌ను నియమించిన ప్రభుత్వం ఏది?**

1) జనతా 2) జనతాదళ్

3) కాంగ్రెస్ 4) ఎన్.డీ.ఎ.

**జ: జనతా**

SAKSHI